SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.

7036644111, 9490140565

సంపుటి: 19 | సంచిక: 192 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 21 మే 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

## నా శవంపై కాషాయ జెండా కప్పాలి

### ఫేక్ ప్రచారాలను పట్టించుకోను

భగీరథ్‌ను నేనే పోలీసులకు అప్పగించా

- కొత్త పార్టీ, బర్తరఫ్, అరెస్ట్ వార్తలు అవాస్తవం
- బీఆర్ఎస్ గడీలను బద్దలు కొట్టినందుకే కక్ష సాధింపు ప్రయత్నాలు
- బండి సంజయ్ భావోద్వేగ వ్యాఖ్యలు

3





# ఇక జిల్లాలకూ ఐటీ వెలుగులు

## హైదరాబాద్ వెలుపల జీసీసీలు

- 'బియాండ్ హైదరాబాద్'పై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్!
- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ హైవేల వెంట జీసీసీ
- భారీ డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూసేకరణ..
- పెట్టుబడుల కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ'
- టీ-ఫైబర్ ప్రాజెక్టుకు మూడు నెలల డెడ్‌లైన్..
- ప్రభుత్వ కార్యాలయాలన్నీ అనుసంధానం కావాల్సిందే



**సమయం న్యూస్, హైదరాబాద్:** తెలంగాణలో సమాంతర ప్రాంతీయ అభివృద్ధి, ద్వితీయ శ్రేణి నగరాల ప్రగతే లక్ష్యంగా ఐటీ రంగాన్ని జిల్లాలకు విస్తరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐటీ, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలలో రాష్ట్రాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ఆయన పనుల్లో వేగం పెంచారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్ఆర్డీ)లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల ఉన్నత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు పలు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ఐటీ కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాల్లోని యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ (జీసీసీల), ఐటీ సంస్థలను ఏర్పాటు చేసే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు (ఇన్సెంటివ్స్) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, విజయవాడ రహదారుల వెంట అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను తక్షణమే గుర్తించాలని ఆదేశించారు. ఈ ప్రాంతాలలో జీసీసీల ఏర్పాటును ప్రోత్సహించేలా సరికొత్త 'ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీ'ని తీసుకురావాలన్నారు.


మిగతా 2 లో

## తీవ్రమైన ఎండలు సీఎం సూచనలు

ప్రజలంతా అప్రమత్తం కావాలి

జాగ్రత్తలు తీసుకునేలా కలెక్టర్లు చూడాలి

2



## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

- వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ

4

లంచగొండి అధికారులపై

## ఫిర్యాదు చేస్తే రూ.లక్ష

- అవినీతి నిర్మూలనపై సీఎం విజయ్ ఫోకస్
- ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యం
- ప్రభుత్వ శాఖలకు మూడు నెలల గడువు


4



## చంద్రయాన్-3 మరో సంచలనం

4

విక్రమ్ ల్యాండింగ్ సమయంలో కీలక విషయం వెలుగులోకి..





## ప్రకాశం పంతులుకు స్మృతివనం ఏర్పాటు చేయాలి

- బ్రాహ్మణ సంఘం ప్రతినిధులకు జగన్ హామీ

5

## ఆసిఫాబాద్‌లో ఇందిరమ్మ పండుగ



- జూన్ 2న రెండో విడత పథనికి శ్రీకారం
- నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి

2



## నేటి నుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సీఎం రేవంత్

తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి

హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా

విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం

4



2

## గండికోట-2కు గ్రీన్ సిగ్నల్

5

- కడపలో అదానీ భారీ పవర్ ప్రాజెక్ట్
- 2250 మెగావాట్ల మెగా ప్రాజెక్ట్‌కు సర్కార్ ఓకే
- క్లీన్ ఎనర్జీ పాలసీ కింద అదానీ ప్రాజెక్టుకు ప్రోత్సాహం
- 72 నెలల్లో ప్రాజెక్టు పూర్తి లక్ష్యం



## మెడికల్ షాపుల బంద్ విజయవంతం




ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది.



## తీవ్రమైన ఎండలు.. సీఎం సూచనలు

**ప్రజలంతా అప్రమత్తం కావాలి.. జాగ్రత్తలు తీసుకునేలా కలెక్టర్లు చూడాలి**

**హైదరాబాద్, మే 20:** తీవ్రమైనవడ గాలులు, ఎండ తీవ్రతపైవాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలోప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రతఎక్కువగాఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలుతీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినసంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశర చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## కోనేరులో పడి ముగ్గురు బాలల మృతి

**జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం**



**జగిత్యాల, మే 20:** జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి–భూషణం దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి–శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## యువతి కిడ్నాప్ కేసు సుఖాంతం

**ఛేజ్ చేయడంతో పారిపోయిన దుండుగులు**

**హైదరాబాద్, మే 20:** అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగిసింది. ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే యువతి సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. ఫోన్ నంబర్ ఆధారంగా యువతిని పోలీసులు గుర్తించారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి యువతి కిడ్నాప్ అవడం సంచలనం సృష్టించింది. ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. జోయ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతిని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కిడ్నాప్‌కు ముందు యువతి ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్ నంబర్ ఆధారంగా.. మలక్‌పేటకు చెందిన యువతిగా నిర్ధారించారు. అక్కడకు వెళ్లి చూడగా.. యువతి తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం

హైదరాబాద్, మే 20: ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఇక జిల్లాలకూ ఐటీ వెలుగులు

మొదటి పేజీ తరువాయి



భవిష్యత్తు డిజిటల్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరి కొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలన్నారు. అయితే, ఈ డేటా సిటీల నిర్వహణకు భారీగా నీటి అవసరం ఉంటుందని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్టీపీల ద్వారా రీసైకిల్ చేసిన నీటినే వినియోగించేలా పక్కా ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రతిష్టాత్మక 'ఫ్యూచర్ సిటీ' అభివృద్ధిపై సీఎం ప్రత్యేకంగా సమీక్షించారు. ఫ్యూచర్ సిటీలో పూర్తి పర్యావరణ హిత 'నెట్–జీరో' విధానాలను అమలు చేయాలని, ప్రపంచ స్థాయి సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని నిర్మించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'హెల్త్ క్లస్టర్' మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీని కలిసి అభ్యర్థిస్తానని సీఎం పేర్కొన్నారు. హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని, కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా ల్యాండ్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు. భారీ అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ఒక ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్వెస్టర్లకు ఒకే వేదికపై సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు మంజూరు చేసే విధానం రావాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని సూచించారు. అలాగే, యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'తో పారిశ్రామిక కంపెనీలు ఒప్పందాల న్చేసుకునేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ 'టీ–ఫైబర్'పై సీఎం రేవంత్ రెడ్డి గడువు విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా ఈ నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని డెడ్‌లైన్ పెట్టారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.54 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. వీటితో పాటు, రాష్ట్రంలో రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# నేటి నుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

- భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సీఎం రేవంత్
- పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి
- హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం



**హైదరాబాద్, మే 20:** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ అంత్య పుష్కరాలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. మే 21 నుంచి జూన్ 1 వరకు కాళేశ్వరంలో జరిగే ఈ పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులు భక్తిశ్రద్ధలతో పుష్కర స్నానాలు ఆచరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా భక్తులు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని కోరారు. బుధవారం తెల్లవారుజామున 5.43 గంటలకు తొలి పుష్కర స్నానంతో పుష్కరాలు ప్రారంభమవుతాయి. కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి తొలి పుష్కర స్నానం చేయనుండగా, గవర్నర్ శివప్రతాప్ శుక్లా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ 12 రోజుల పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ఘాట్ ప్రాంతాల్లో 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. భద్రత కోసం ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లు, ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను మోహరించారు. భక్తుల రాకపోకల కోసం 90 షటిల్ బస్సులు నడపనున్నారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, హారతులు, తెప్పోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్థం 500 టాయిలెట్లు, తాగునీటి కోసం ప్రత్యేక ఓహెచ్ఆర్‌సీలు, 23 పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. లక్షా 70 వేల వాహనాలు వచ్చే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని 245 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. వైద్య సేవల కోసం 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. 300 మంది వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బందిని నియమించగా, అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. మహదేవ్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రెఫరల్ ఆసుపత్రిగా ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా పుష్కర ఘాట్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు, కాయర్ మ్యాట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం 300 మంది సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. గతంలో జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, మే 20:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుపడుతున్నారు.



# ఆసిఫాబాద్‌లో ఇందిరమ్మ పండుగ

**జూన్ 2న రెండో విడత పథనికి శ్రీకారం**

**నియోజకవర్గానికి 3500 ఇండ్ల మంజూరు**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, మే 20:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026–28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు**

**అధికారులతో సమీక్షించిన ప్రత్యేక ప్రధానకార్యదర్శి**

**హైదరాబాద్, మే 19:** జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్, గన్ పార్కు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ఆయన ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ , నగరంలోని ప్రముఖ ప్రదేశాలైన అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, చార్మినార్, ప్రజాభవన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి పరేడ్ గ్రౌండ్ వద్ద అన్ని విభాగాలు సంయుక్తంగా రిహార్సల్స్ చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నవీన్ మిట్టల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శి రఘునందన్ రావు, డిజిపి మహేశ్ భగవత్, ఎడిజి(ఇంటలిజెన్స్) విజయ్ కుమార్, టిజి జెన్కో సిఎండి హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, జలమండలి ఎండి అశోక్ రెడ్డి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ బాధితుల కోసం డీ-అడిక్షన్ సెంటర్లు..

**సైబర్ క్రైమ్ నియంత్రణపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు!**

**హైదరాబాద్:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల మహమ్మారిని అరికట్టడంతో పాటు డ్రగ్స్ బారిన పడిన బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక డీ-అడిక్షన్ (వ్యసన విముక్తి) కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (వీజ=ం=ఱ) 'బోధి పెవిలియన్'లో పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ హైలెవెల్ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు అదనపు డీజీలు, పోలీస్ కమిషనర్లు, ఐజీలు పాల్గొన్నారు. పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి నాన్-క్యాడర్ ఐపీఎస్ వరకు ఎవరికైనా ప్రమోషన్ వచ్చిన తర్వాత.. వారు ఖచ్చితంగా రెండేళ్ల పాటు ఇతర విభాగాలలో (అదర్ వింగ్స్) పని చేసేలా నిబంధన తీసుకురావాలని సీఎం సూచించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా సీఎస్, డీజీపీలను ఆదేశించారు. అలాగే, అంతర్గతంగా అన్ని విభాగాలు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయం (కోఆర్డినేషన్) మరింత పెరగాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెరుగుతున్న సాంకేతిక నేరాల దృష్ట్యా రాష్ట్రంలో ఫోరెన్సిక్ సెంటర్లు, డేటా సెంటర్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ అభ్యర్థుల శిక్షణ (ట్రైనింగ్) సమయంలోనే సైబర్ క్రైమ్ విభాగంలో పని చేయడం కోసం ప్రతిభావంతులను సెలెక్ట్ చేయాలని సూచించారు. అంతేకాకుండా, నూతనంగా ఏర్పాటవుతున్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో పోలీస్ విభాగం కోసం సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక కోర్సును ప్రవేశపెట్టాలన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, అసలు నగరంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఫైర్ డిపార్ట్‌మెంట్ కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. మున్సిపల్ శాఖ, 'హైడ్రా' (న్ఱ=ూ) లతో సమన్వయం చేసుకుంటూ జూన్ 15 లోగా ఫైర్ సేఫ్టీపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డెడ్‌లైన్ విధించారు. అలాగే నాలాల మెయింటెనెన్స్ కోసం మెట్రో వాటర్ వర్క్స్, మ్యాన్‌హోల్స్ నిర్వహణ కోసం పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హైడ్రా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు సంయుక్తంగా బాధ్యత వహించాలన్నారు.

**అడ్డగోలు ఫ్లెక్సీలపై ఉక్కుపాదం.. నైట్ పెట్రోలింగ్ పెంపు**

హైదరాబాద్ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా ఫ్లెక్సీలు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సీఎం అధికారులను నిలదీశారు. నగర అందాలను దెబ్బతీసే ఇలాంటి అక్రమ ఫ్లెక్సీల విషయంలో పోలీస్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ (+ఎవీజ) అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. వీటితో పాటు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ (చీఅస్త్రష్ట్రూఞతీశీశ్రీ) ను మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు.

# నా శవంపై కాషాయ జెండా కప్పాలి

- ఫేక్ ప్రచారాలను పట్టించుకోను
- భగీరథ్‌ను నేనే పోలీసులకు అప్పగించా
- కొత్త పార్టీ, బర్తరఫ్, అరెస్ట్ వార్తలు అవాస్తవం
- బీఆర్ఎస్ గడీలను బద్దలు కొట్టినందుకే కక్ష సాధింపు
- బండి సంజయ్ భావోద్వేగ వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 20:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తనపై జరుగుతున్న ప్రచారాలపై తీవ్రంగా స్పందించారు. తాను కొత్త పార్టీ పెడుతున్నానంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. బీజేపీ పట్ల తన నిబద్ధత జీవితాంతం కొనసాగుతుందని, "చనిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలి" అనేదే తన చివరి కోరిక అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బండి సంజయ్ విచ్చేయగా భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. "బీజేపీ జిందాబాద్", "మోదీ జిందాబాద్", "బండి సంజయ్ జిందాబాద్" అంటూ నినాదాలతో కార్యాలయం మార్మోగింది. కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. దాదాపు రెండు గంటల పాటు కార్యకర్తలతో గడిపిన అనంతరం మీడియాతో మాట్లాడారు. కొత్త పార్టీ పెడుతున్నారనే ప్రశ్నకు స్పందించిన బండి సంజయ్, "బండి సంజయ్ అంటే ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలుసు. బీజేపీ కోసం జీవితాన్ని అంకితం చేసిన కార్యకర్తను నేను. ఫాల్తుగాళ్లు చేసే ప్రచారానికి స్పందించాల్సిన అవసరం లేదు" అన్నారు. "బీజేపీలో కమిట్‌మెంట్‌తో పనిచేసే ప్రతి కార్యకర్త చివరి కోరిక ఏమిటంటే... చనిపోయాక తన శవంపై కాషాయ జెండా కప్పాలని కోరుకుంటాడు. నాది కూడా అదే కోరిక" అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రివర్గం నుంచి తనను తొలగించబోతున్నారనే ప్రచారంపై బండి సంజయ్ వ్యంగ్యంగా స్పందించారు. "తెలంగాణలో బీఆర్ఎస్‌కు 17 మంది ఎంపీలు ఉన్నారు కదా? బహుశా కేంద్ర ప్రభుత్వం వాళ్ల సహకారంతోనే నడుస్తోందేమో. అందుకే నన్ను బర్తరఫ్ చేయాలనే నిర్ణయం కేసీఆర్, కేటీఆర్ తీసుకుని ఉంటారు" అంటూ ఎద్దేవా చేశారు. తన అరెస్టుపై వస్తున్న వార్తలను కూడా బండి సంజయ్ ఖండించారు. "కేసీఆర్ కొడుకు విసిరే చిల్లర మెతుకులకు ఆశపడి కొన్ని ఛానళ్లు, సోషల్ మీడియా వేదికలు ఫేక్ కథనాలు ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టాం. పదేళ్ల కుటుంబ పాలనను అంతం చేశాం. అందుకే కక్ష సాధింపుతో ఇలాంటి ప్రచారం చేస్తున్నారు" అని ఆరోపించారు. బండి భగీరథ్ కేసుపై వస్తున్న ఆరోపణల గురించి స్పందిస్తూ, "ఒక తండ్రిగా నేను నా కొడుకును స్వయంగా పోలీసుల విచారణకు అప్పగించాను. చట్టం ముందు అందరూ సమానమే. కానీ నన్ను, బీజేపీని బదనాం చేయడానికే సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తున్నారు" అన్నారు. "ఎన్ని విష ప్రచారాలు చేసినా ప్రజలు బీజేపీతోనే ఉన్నారు. ఫేక్ వార్తలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు" అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

- సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం
- నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి



**న్యూఢిల్లీ, మే 20:** విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ. 5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ. 4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ. 30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ. 21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ. 9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# జొన్న రైతుల ఆందోళన

**ఆదిలాబాద్, మే 20:** గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు.



# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

**ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ**

**హైదరాబాద్, మే 20:** రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్,, ÷ర్ ఎక్సిటింగ్విషర్, ఎమ్జ్గ÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

# బొగ్గు గ్యాసిఫికేషన్‌పై సింగరేణి ముందడుగు

- కిషన్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి భేటీ
- కొత్త బొగ్గు గనులు కేటాయించాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, మే 20:** బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ట్రంప్ దూకుడుకు అమెరికా సెనెట్ కత్తెర!

## ఇరాన్‌పై యుద్ధ హెచ్చరికల మధ్య అధ్యక్ష అధికారాలపై పరిమితులు

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు.. ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు

**ప్రపంచం మొత్తం ఆర్థిక సంక్షోభం, యుద్ధ భయాలు, ఆహార కొరతలతో వణుకుతున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఇరాన్‌పై యుద్ధ డప్పు మోగిస్తూనే ఉన్నారు. "చర్చలు విఫలమైతే రెండు మూడు రోజుల్లోనే దాడులు ప్రారంభమవుతాయి" అంటూ ట్రంప్ చేసిన హెచ్చరికలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి.**

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహారఇర శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధ్యానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమినియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ ర్గి÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వణ్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# చంద్రయాన్-3 మరో సంచలనం

- విక్రమ్ ల్యాండర్ కీలక ఆవిష్కరణ
- విక్రమ్ ల్యాండింగ్ సమయంలో కీలక విషయం వెలుగులోకి..



**బెంగళూరు:** ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ మరో కీలక శాస్త్రీయ ఆవిష్కరణకు దారితీసింది. విక్రమ్ ల్యాండర్ చేసిన చిన్న 'హాప్ ఎక్స్‌పెరిమెంట్' చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంత ఉపరితలం గురించి కొత్త వివరాలను బయటపెట్టింది. మిగిలిపోయిన ఇంధనాన్ని ఉపయోగించుకోవాలనే అనూహ్య నిర్ణయంతో ఈ ప్రయోగం చేపట్టారు. చంద్రుడిపై శివశక్తి పాయింట్ వద్ద ఉన్న నేల గతంలో భావించిన దానికంటే చాలా వైవిధ్యమైనదని, సంక్లిష్టమైనదని వెల్లడించే ఒక మైలురాయిగా ఈ ప్రయోగం నిలిచింది. ఈ ప్రయోగంలో ల్యాండర్ సుమారు 40 నుంచి 50 సెంటీమీటర్లు పైకి ఎగిరి, కొద్దిదూరం పక్కకు వెళ్లి మళ్లీ సాఫ్ట్‌గా ల్యాండ్ అయింది. ఈ ప్రయోగం వల్ల చంద్రుడి ఉపరితలంపై ఉన్న పై పొర తొలగిపోయి, లోపలి మట్టిని చంద్ర సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ పరికరం పరిశీలించే అవకాశం లభించింది. దీంతో చంద్రుడి మట్టి ఒకేలా కాకుండా పలు పొరలుగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పైభాగం పొర చాలా మెత్తగా ఉండగా, కింద భాగం మరింత ఘనంగా ఉందని అధ్యయనం తెలిపింది. ఈ సమాచారం భవిష్యత్ చంద్ర మిషన్లకు చాలా కీలకంగా మారనుంది. ముఖ్యంగా నాసా ఆర్టెమిస్ మిషన్ ద్వారా చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలనే ప్రణాళికలకు ఈ డేటా ఉపయోగపడనుందని నిపుణులు చెబుతున్నారు. 2023 జులై 14న ప్రయోగించిన చంద్రయాన్ 3, చంద్రుని దక్షిణ ధ్రువం ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ అయి ప్రపంచాన్ని అబ్బురపరిచింది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన మొట్ట మొదటి దేశంగా భారత్ నిలిచింది.

# లంచగొండి అధికారులపై ఫిర్యాదు చేస్తే రూ.లక్ష బహుమతి!

## అవినీతి నిర్మూలనపై సీఎం విజయ్ ఫోకస్

## ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యం

## ప్రభుత్వ శాఖలకు మూడు నెలల గడువు

**చెన్నై, మే 20:** తమిళనాడులో అవినీతిని అరికట్టేందుకు సీఎం విజయ్ ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్ చేసే అధికారులపై ప్రజలు ఫిర్యాదు చేస్తే వారికి రూ.1 లక్ష వరకు బహుమతి ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. అవినీతి అధికారులపై నేరుగా ప్రజల నుంచే సమాచారం సేకరించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ పోర్టల్, ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదు చేసే వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని ప్రభుత్వం హామీ ఇస్తున్నట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖలో కూడా సమూల మార్పులు తీసుకురావాలని సీఎం విజయ్ ఆదేశించినట్లు తెలుస్తోంది. శాఖలో రాజకీయ జోక్యం, అంతర్గత అవినీతి వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పోలీస్, మున్సిపల్, ట్రాన్స్‌పోర్ట్ శాఖల పనితీరుపై ప్రత్యేక నిఘా పెట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. టెండర్లు, కాంట్రాక్టులు, ఉద్యోగ నియామకాలలో పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సమాచారం. "ప్రజల డబ్బు పవిత్రమైనది.. అవినీతి చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం" అంటూ అధికారులకు సీఎం విజయ్ గట్టి హెచ్చరిక జారీ చేసినట్లు తెలుస్తోంది.






# ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

## యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం

**వాషింగ్టన్, మే 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ క్లళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక

## పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం

**న్యూఢిల్లీ, మే 20:** సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ÷ూక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్‌చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశ్రాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.



# జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

## వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ



**న్యూఢిల్లీ, మే 20:** కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.



# కల్తీ లేదు.. కార్బైడ్ లేదు..

**రోడ్డు పక్కన తాటిముంజలు తిన్న చంద్రబాబు దంపతులు..**

**కార్మికుడితో ముచ్చటించి యోగక్షేమాలు ఆరా!**

**సీఎం నిరాడంబరతపై స్థానికుల ప్రశంసలు..**

**కుప్పం ప్రజల మనసులాగే స్వచ్ఛమైనవి: చంద్రబాబు ట్వీట్**

**చిత్తూరు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి బుధవారం తమ పాత రోజులను గుర్తుచేసుకున్నారు. బుధవారం సీఎం దంపతులు తమ సొంత నియోజకవర్గమైన కుప్పానికి రోడ్డు మార్గంలో బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన ఒక పేద కార్మికుడు తాటిముంజలు అమ్ముతుండటం చూసి, సీఎం చంద్రబాబు తన వాహనాన్ని ఆపించారు. సీఎం దంపతులిద్దరూ స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్దకు వెళ్లి తాటిముంజలను కొనుగోలు చేయడమే కాకుండా.. అక్కడే నిలబడి ఎంతో ఆప్యాయంగా తిన్నారు. ఈ అరుదైన, అందమైన క్షణాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అధికారిక సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కల్తీ లేదు... కార్బైడ్ లేదు... పురుగుల మందుల గోల లేదు... మా కుప్పం ప్రజల మనసులాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటిముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తాటిముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి చంద్రబాబు ఎంతో ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ పేద కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, ప్రకృతిసిద్ధమైన ఆహార ప్రాధాన్యత గురించి చంద్రబాబు మాట్లాడారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, ఆప్యాయతలను అక్కడ ఉన్న స్థానికులు ఎంతో ప్రశంసించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం

**ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటీ స్పీకర్**



**భీమవరం, మే 20:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చెత్త రాజకీయాలు చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

# ప్రేమ పేరుతో వివాహితకు వేధింపులు

**యువకుడికి గుండు కొట్టి ఊరేగించిన గ్రామస్తులు..!**

**అనంతపురం, మే 20:** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో ప్రేమ పేరుతో ఓ వివాహితను వేధిస్తున్నాడన్న ఆరోపణలతో గ్రామస్తులు యువకుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనికి గుండు కొట్టి చెప్పులు, చీపురులు కట్టి గ్రామంలో ఊరేగించిన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన యువకుడు కొంతకాలంగా వివాహితను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పలుమార్లు మందలించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదని సమాచారం. దీంతో గ్రామస్తుల్లో అసహనం పెరిగింది. ఆగ్రహంతో యువకుడిని పట్టుకున్న గ్రామస్తులు దేహశుద్ధి చేసినట్లు తెలుస్తోంది. అనంతరం గుండు కొట్టి గ్రామంలో ఊరేగించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. యువకుడిపై వచ్చిన ఆరోపణలతో పాటు గ్రామస్తులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న అంశంపైనా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళలపై వేధింపుల విషయంలో కఠిన చర్యలు అవసరమని కొందరు అభిప్రాయపడుతుండగా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యక్తులను అవమానించడం సరైంది కాదని మరికొందరు అంటున్నారు.

# గండికోట-2కు గ్రీన్ సిగ్నల్

- కడపలో అదానీ భారీ పవర్ ప్రాజెక్ట్
- 2250 మెగావాట్ల మెగా ప్రాజెక్ట్‌కు సర్కార్ ఓకే
- క్లీన్ ఎనర్జీ పాలసీ కింద ప్రాజెక్టుకు ప్రోత్సాహం
- 72 నెలల్లో ప్రాజెక్టు పూర్తి లక్ష్యం



**అమరావతి, మే 20:** ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇంధన ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వైఎస్ఆర్ కడప జిల్లాలో 2,250 మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు అదానీ గ్రీన్ ఎనర్జీ అనుబంధ సంస్థ అదానీ హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ లిమిటెడ్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఈ ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేశారు. 'గండికోట-2' పేరుతో లార్డ్ బాలాజీ దొంతి కోన పీఎస్పీ పార్కులో ఈ ప్రాజెక్టును నిర్మించనున్నారు. దేశంలోనే అతిపెద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులలో ఇది ఒకటిగా నిలిచే అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, డేటా సెంటర్ల వంటి అధునాతన పరిశ్రమలకు అవసరమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాలో ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. పంప్డ్ స్టోరేజీ విధానంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి అధికంగా ఉన్న సమయంలో మిగులు విద్యుత్‌తో నీటిని పైభాగానికి పంపించి, అవసరమైన సమయంలో తిరిగి కిందకు వదిలి టర్బైన్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. దీంతో 24 గంటల పాటు స్వచ్ఛమైన విద్యుత్ అందించే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టు కోసం గండికోట జలాశయం నుంచి ఒకేసారి నింపేందుకు 29.20 ఎంసీఎం నీటిని, ప్రతి ఏడాది ఆవిరి నష్టాల భర్తీకి 2.20 ఎంసీఎం నీటిని కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ--2024 కింద ఈ ప్రాజెక్టుకు ప్రోత్సాహకాలు అందనున్నాయి. ఈ విధానం ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రాజెక్టును 72 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. విధానపరమైన స్థిరత్వం, వేగవంతమైన అనుమతులతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని ప్రభుత్వం వెల్లడించింది.

# తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు



**పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత!**

**తెలంగాణలో అత్యధికంగా 46.5 డిగ్రీల ఎండ**

**రెండు రాష్ట్రాల్లోనూ 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు**

**నిప్పుల కొలిమిలా మారిన జిల్లాలు**

**రాబోయే నాలుగు రోజులు మరింత జాగ్రత్త..**

**విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక**

**హైదరాబాద్/అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగ్గుమంటున్నాడు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలో నిర్మల్ జిల్లాలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హన్మకొండలో 46.4 డిగ్రీలు, జగిత్యాలలో 46.3 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కృష్ణా జిల్లా కంకిపాడు, ప్రకాశం జిల్లా మార్కాపురం మండలంలోని నందనమారెళ్లలో 46.1 డిగ్రీలు, పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మధ్యాహ్న వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, తేలికపాటి దుస్తులు ధరించడం, ఎండలో ఎక్కువసేపు పనిచేయకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆంధ్ర విద్యా నమూనా దేశానికే ఆదర్శం కావాలి

- అంతర్జాతీయ స్థాయి బోధనకు ప్రభుత్వ పాఠశాలల్లో చర్యలు
- చదువుకు దూరమైన విద్యార్థులపై దృష్టి
- ప్రతి జిల్లాలో ఆదర్శ పాఠశాలల అభివృద్ధికి ప్రణాళిక
- రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్



**అమరావతి, మే 20 :** దేశానికే ఆదర్శంగా నిలిచే ఆంధ్ర విద్యా నమూనాను రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్య, సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయి బోధనా విధానాలను అధ్యయనం చేసేందుకు ఉపాధ్యాయులను విదేశాలకు పంపిస్తున్నామని, అక్కడి అనుభవాలను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతి సచివాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, అదనపు ప్రాజెక్టు సమన్వయకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. విద్యా వ్యవస్థలో నాణ్యత పెంపు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్య కూడా పోటీ ప్రపంచానికి తగిన స్థాయికి చేరుకోవాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను సొంత పిల్లల్లా భావించాలని అధికారులకు సూచించారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో లక్ష మందికి పైగా పిల్లలు చదువుకు దూరంగా ఉన్నారని, వారిని తిరిగి పాఠశాలలకు తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వలస కార్మికుల కుటుంబాలకు చెందిన పిల్లలు చదువు మానేసి పనులకు వెళ్లే పరిస్థితి లేకుండా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. గ్యారంటీడ్ ప్రాథమిక అభ్యాస కార్యక్రమాన్ని ఉద్యమంలా అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికత వినియోగంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు క్లిక్కర్ సాంకేతికత, క్రోమ్ పుస్తకాలు అందించనున్నట్లు చెప్పారు. కృత్రిమ మేధస్సు ఆధారిత అభ్యాస విధానాలు, డిజిటల్ విద్యా పద్ధతులను త్వరలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. లీకేజీలు లేని భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు వంటి సౌకర్యాలపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ వంటశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు పాఠశాలను అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి జిల్లాలో కనీసం ఒక ఆదర్శ పాఠశాలను రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యలో సాంకేతికతతో పాటు నైతిక విలువలు కూడా ముఖ్యమని మంత్రి తెలిపారు. ప్రతి శనివారం విలువల ఆధారిత విద్య, యోగా, క్రీడలు, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యాశాఖలో ఇప్పటికే పలు సంస్కరణలు అమలు చేశామని, ఉపాధ్యాయులు బోధనపై మరింత దృష్టి పెట్టేలా మార్పులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

# ప్రకాశం పంతులుకు స్మృతివనం ఏర్పాటు చేయాలి

**తాడేపల్లి, మే 20 :** స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు జగన్‌ను కలిసి కీలక వినతిపత్రం సమర్పించారు. రాజధానిలో ప్రకాశం పంతులుకు గుర్తుగా స్మృతివనం ఏర్పాటు చేయాలని, శాసనసభ ప్రాంగణంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో దక్షిణ భారతదేశం నుంచి ప్రకాశం పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి త్యాగాలు, జీవిత విశేషాలు భావితరాలకు తెలియజేసేలా ప్రత్యేక స్మారక నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ నాయకత్వంలో సంఘ ప్రతినిధులు ఈ అంశాన్ని జగన్ దృష్టికి తీసుకువచ్చారు. చరిత్రలో ప్రకాశం పంతులు సేవలు చిరస్థాయిగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై స్పందించిన జగన్, అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అంశాన్ని పరిశీలించి స్మృతివనం, విగ్రహ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. జగన్ హామీపై బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొని ప్రకాశం పంతులుకు ఘన నివాళులర్పించారు.



# ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు సమగ్ర కార్యాచరణ

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

■ **కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి, మే 20 (సమయం న్యూస్):** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1, 2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమన్నారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి నమోదు ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు. జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేసి, ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 28 నాటికి అన్ని ఫిర్యాదులు పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ఓటరు పేరు తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్లు పాత ఓటర్లతో సంబంధాన్ని లేదా కొత్త నమోదు ఆధారాలను చూపించాలని తెలిపారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేకపోతే ఫారం-6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**-జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఐఏఎస్.**





**నారాయణపేట, మే.20,(సమయం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉందని దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలనీ జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. దివ్యాంగుల తల్లిదండ్రులు ధన్యులు అని, వాళ్లను పెంచడం గొప్ప విషయం అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ( అలింకో), విద్యా శాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరు కాగా, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, డీ ఈ ఓ గోవింద రాజులు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీ పీ ఆర్ వో రషీద్, సెక్టారియల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, ఏం ఈ వో బాలాజీ, మధ్యాహ్న భోజన సమన్వయ కర్త యాదయ్య శెట్టి, అలిమ్ కో ప్రతినిధులు రోహిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పూజ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన దివ్యంగ పిల్లలకు, వారి తల్లిదండ్రులు, అతిథులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..దివ్యాంగుల చదువు, ఎదుగుదల ఎక్కడా అగవద్దన్నారు. ప్రభుత్వం మీ కోసం ఉందని దివ్యాంగులకు ఆమె భరోసా ఇచ్చారు. ఏదైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వారి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ పరంగా తాము ముందు ఉంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ.. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పది ఫలితాలలో దివ్యంగ విద్యార్థి 416 మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలోని భవిత సెంటర్ తో పాటు 11 నాన్ భవిత సెంటర్ల ను ఈ సంవత్సరం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు 4 శాతం ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సెక్టోరియల్ అధికారి రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ. .భారత ప్రభుత్వం దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తోందనీ, గతేడాది ఆగస్టు లో అలింకో సంస్థ శిబిరం నిర్వహించి ప్రత్యేక అవసరాలు గల 95 మంది విద్యార్థులకు 103 పరికరాలు పంపించినట్లు తెలిపారు. దివ్యాంగులకు చదువు లో అనేక రకాల ప్రాధాన్యత ఇస్తోందనీ, పదో తరగతి పరీక్షలలో వారికి రెండు పరీక్షలు మినహాయింపు ఇచ్చిందని, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశం ఉందన్నారు. ఈ సారి పదో తరగతి పరీక్షలను 23 మంది దివ్యంగా విద్యార్థులు రాశారని, అందరూ పాస్ అయ్యారనీ, 100 శాతం ఉత్తీర్ణత సాధించారనీ చెప్పారు. 23 మంది లో ఒక విద్యార్థి అత్యధికంగా 416 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పది తర్వాత దివ్యంగా విద్యార్థులు ఓపెన్ ఇంటర్ చదువుకోవచ్చని తెలిపారు. అనంతరం కలెక్టర్ పుర, మార్కెట్ చైర్మన్ లతో కలిసి దివ్యంగులకు ఉచితంగా ఉపకరణాలను పంపిణీ చేశారు.

# చరిత్ర, వారసత్వ సంపద పరిరక్షణ అందరి బాధ్యత

■ **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**జనగాం మే20( సమయం న్యూస్) :**పర్యాటక ప్రాంతాల ప్రాధాన్యత భావితరాలకు చేరాలి

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా బుధవారం జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్ గ్రామంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జీడికల్ గ్రామ చౌరస్తా నుంచి అతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వరకు హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక, చారిత్రాత్మక ప్రాంతాల ప్రాధాన్యతను భావితరాలకు తెలియజేయాలని అన్నారు. యువత, పర్యాటకులను ఆకర్షించే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రెండో భద్రాద్రిగా పేరొందిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆలయ పూజారులు వేద మంత్రాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం కలెక్టర్‌కు వేద ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమం ముగింపులో టూరిజం గైడ్‌కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్, అధికారులు, ఆలయ చైర్మన్, పూజారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారి నర్సింహారావు, ఎంపీడీఓ, జీసీడీఓ, సర్పంచ్, ఆలయ చైర్మన్, ఈఓ, గ్రామస్తులు, టీఎస్ఎస్ కళాకారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాభివృద్ధికి కలెక్టర్ భరోసా

■ **విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తాం**

■ **జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఐఏఎస్**



**నారాయణపేట, మే.20(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, నారాయణపేటలో జిల్లా వార్షిక విద్యా ప్రణాళిక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి గౌరవ జిల్లా కలెక్టర్ మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి మార్గదర్శక ప్రసంగం చేశారు.

**అకాడమిక్ బలోపేతానికి ప్రత్యేక చర్యలు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా నాణ్యతాభివృద్ధి, అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సమస్యల పరిష్కారం, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యాస స్థాయిల పెంపు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అకాడమిక్ కార్యక్రమాలు జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే అన్ని అకాడమిక్ కార్యక్రమాలు సమగ్ర ప్రణాళికతో, స్పష్టమైన కార్యాచరణతో మరియు నిరంతర పర్యవేక్షణతో అమలు చేయబడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఫలితాధారిత చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ మేడమ్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం విద్యాశాఖ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, ఎస్‌వో నాగార్జున రెడ్డి, సీఎస్ఎఫ్ ప్రతినిధులు శ్యామ్ సింగ్, జై, శ్రీహర్ష, ఆలోకిత్ ప్రతినిధులు సాయి ప్రమోద్, పవన్, నగేష్, ఎంఈఓలు నిజాముద్దీన్, ఆంజనేయులు, మాధవి, రాంరెడ్డి, గణేష్ సింగ్, బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కిషోర్ మరియు అకాడమిక్ ప్యానెల్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీఓ పాలక మండలి 68వ సమావేశానికి భారత్ ఆతిథ్యం

**న్యూఢిల్లీ, మే 20( సమయం న్యూస్) :** ఆసియా ఉత్పాదకత సంస్థ (ఏపీఓ) పాలక మండలి 68వ సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. మే 20 నుంచి 22 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ సమావేశాలు జరగనున్నాయి. ఏపీఓ చైర్‌గా ఉన్న భారత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశాలకు 20 సభ్య దేశాలకు చెందిన 60 మందికి పైగా సీనియర్ ప్రతినిధులు హాజరుకానున్నారు. మే 21న జరిగే ప్రారంభ సమావేశానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ హాజరుకానున్నారు. మూడు రోజుల సమావేశాల్లో ఏపీఓ విజన్--2030, 2027--28 బడ్జెట్, కార్యదర్శి జనరల్ ఎన్నికల విధానం, సంస్థాగత సంస్కరణలు, వార్షిక నివేదిక, ఆర్థిక ప్రణాళికలపై చర్చించనున్నారు. 2026--27 సంవత్సరానికి ఏపీఓ చైర్, వైస్ చైర్లను కూడా ఎన్నుకోనున్నారు. ప్రారంభ సమావేశంలో ఉత్పాదకత రంగంలో విశేష సేవలందించిన వారికి ఏపీఓ జాతీయ అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఉత్పాదకత ఆధారిత వృద్ధి, ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని ఈ సమావేశం ప్రతిబింబిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు

**హైదరాబాద్, మే 20: ( సమయం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఎంసీఆర్ హెచ్ ఆర్ డి భోది పెవిలియన్‌లో 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారుల శిక్షణ, పరిపాలన వ్యవస్థలో యువ అధికారుల పాత్రపై ముఖ్యమంత్రి వారితో చర్చించారు. సమావేశంలో ఎంసీఆర్ హెచ్ ఆర్ డి వైస్ చైర్మన్ శాంతి కుమారి, కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణి పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రిని కలిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు:**

ఎట్టబోయిన సాయి శివాని, IAS
సచిన్ బసవరాజ్ గుత్తూర్, IAS
పోతరాజు హరి ప్రసాద్, IAS
పారస్ కుమార్, IAS
పి. సురేష్, IAS
నెలటూరు శ్రీకాంత్ రెడ్డి.



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" వేడుకలలో భాగంగా బుధవారం ములుగు మండలం జాకరం యూత్ ట్రైనింగ్ సెంటర్ నేషనల్ హైవే యు-టర్న్ వద్ద నుంచి జాకారం శివాలయం వరకు హెరిటేజ్ వాక్ ను జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రెడ్డి,జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ,పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరక్టర్ బుజ్జి, ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు,విద్య శాఖ అధికారి సిద్ధార్థ్ రెడ్డి, బి డబ్ల్యు ఓ ప్రేమలత,

డి పి ఓ వెంకయ్య, డి పి ఆర్ ఓ రఫిక్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎంపీఓ రహీమ్, జాకారం సర్పంచ్ దాసరి సమత, టూరిజం శాఖ సిబ్బంది, గైడ్స్, టూరిస్ట్ పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ లైఫ్ స్కిల్స్ పై ఉచిత శిక్షణ

**మహబూబాబాద్, మే.20( సమయం న్యూస్/) :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ పై నాలుగు రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బి.సి. స్టడీ సర్కిల్ ఇన్ చార్జి డైరెక్టర్ మాడిశెట్టి నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సాంకేతికతలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న 'మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్' అనే సంస్థతో అనుసంధానంగా జూన్ 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్మీడియెట్ ఆపై విద్యార్హతతో పాటు 18-30 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే సాధారణ సాంకేతిక యుగం ప్రస్తుతం ప్రత్యేకంగా ఏఐ యుగంగా రూపాంతరం చెందుతున్నదని, ప్రతీ వ్యక్తి జీవితంలో ఏఐ ముఖ్య పాత్ర సంతరించు కుంటున్నదని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు హనుమకొండ లష్కర్ బజారులోని బి.సి. స్టడీ సర్కిల్ లో ఈనెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తులో విద్యార్హతలు, ఫోటోతో సంప్రదించాలని మరిన్ని వివరాలకు 0870-2571192 ను సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ప్రజా ప్రణాళిక లో మాక్ పార్లమెంట్ నిర్వహణ





**ఘనపూర్( ములుగు) మే20( సమయం న్యూస్). :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ఈరోజు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో గన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఘనపూర్ సెంటర్ నుండి కోటగుళ్ల గుడి వరకు హెరిటేజ్ వాక్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్పూర్ ఉప సర్పంచ్ కృష్ణ గారు, ఆర్కియాలజి డైరెక్టర్ బుజ్జీ గారు, సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రవీందర్ గారు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సిబ్బంది ఎం శివసాగర్ గారు మరియు యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఆందోళన కలిగిస్తున్న వ్యాధి

**ఎబోలా --- బుండిబుగ్యో రకం.**

**ప్రస్తుతం ప్రధానంగా మధ్య--తూర్పు ఆఫ్రికా ప్రాంతంలో వ్యాప్తి చెందుతోంది. తాజా సమాచారం ప్రకారం ప్రభావిత/ప్రమాదంలో ఉన్న దేశాలు:కాంగో ప్రజాస్వామ్య గణరాజ్యం**

**ఉగాండాదక్షిణ సూడాన్ :** రువాండా --- ప్రమాద సూచనలో ఉంది

ఆఫ్రికా సీడీసీ ప్రకారం కనీసం రెండు దేశాల్లో వ్యాప్తి నిర్ధారణ కావడంతో దీనిని అత్యవసర ఆరోగ్య పరిస్థితిగా పరిగణించారు. అమెరికా సీడీసీ కూడా ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టింది.

Africa CDC o1

ఎబోలా ఎలా వ్యాపిస్తుంది?

రోగి రక్తం, లాలాజలం, చెమట, వాంతులు, విరేచనాలు, మూత్రం వంటి శరీర ద్రవాల ద్వారా వ్యాపిస్తుంది. రోగి ఉపయోగించిన బట్టలు, మంచం వస్త్రాలు, సూదులు, వైద్య పరికరాల ద్వారా కూడా సోకే అవకాశం ఉంది. దోమల ద్వారా వ్యాపిస్తుందనే ఆధారం లేదు.

**CDCలక్షణాలు:**

జ్వరం, తీవ్రమైన బలహీనత, తలనొప్పి, కండరాల నొప్పులు, గొంతు నొప్పి మొదట కనిపిస్తాయి. తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, కొన్ని సందర్భాల్లో రక్తస్రావం కనిపించవచ్చు. లక్షణాలు సాధారణంగా వైరస్ సోకిన 2 నుంచి 21 రోజుల్లో కనిపిస్తాయి.

**CDCముందస్తు జాగ్రత్తలు:**

ఎబోలా ప్రభావిత దేశాలకు అత్యవసరం కాని ప్రయాణాలు నివారించాలి. జ్వరం లేదా వాంతులు ఉన్న వ్యక్తులతో దగ్గర సంబంధం పెట్టుకోవద్దు. రోగి శరీర ద్రవాలు, రక్తం, వాడిన బట్టలు, మంచం వస్త్రాలను తాకరాదు. చేతులు తరచూ సబ్బుతో కడగాలి లేదా శానిటైజర్ వాడాలి. అడవి జంతువుల మాంసం, చనిపోయిన జంతువులను తాకడం నివారించాలి. ప్రభావిత దేశం నుంచి వచ్చిన తర్వాత 21 రోజుల్లో జ్వరం, వాంతులు, విరేచనాలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# కుల గణనపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతనీయం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ మే20( సమయం న్యూస్) :** జనగణనలో కుల గణన చేపట్టేందుకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. కుల గణన వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడం సామాజిక న్యాయానికి బలాన్నిచ్చే తీర్పు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కుల గణన నిర్వహించి, "ఎవరెంతో వారికంతా" అనే సామాజిక న్యాయ లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణ మాదిరిగా దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు.కచ్చితమైన కుల గణన లెక్కలు ఉన్నప్పుడే బలహీన వర్గాలకు నిజమైన న్యాయం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశామని, ఆ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ బిల్లును ఆమోదింపజేయాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబద్: మే20( సమయం న్యూస్) :** తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# ఆన్‌లైన్ మందుల జీవోపై పోరు

**ఉమ్మడి కోటగిరి మండలంలో ప్రశాంతంగా నిరసనలు....**




**కోటగిరి,పోతంగల్ మే 20 ( సమయం న్యూస్ )** నిజామాబాదు జిల్లా ఉమ్మడి కోటగిరి, పోతంగల్ మండలాల్లో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఆన్ లైన్‌లో మందుల అమ్మకాలకు అనుమతినిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 817ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ (ఏఐఓసీడీ) ఇచ్చిన దేశవ్యాప్త బంద్ పిలుపునకు స్థానిక వ్యాపారులు సంఘీభావం ప్రకటించారు. ఈ నిరసనలో భాగంగా మండలాల్లోని మెడికల్ దుకాణాలన్నింటినీ స్వచ్ఛందంగా మూసివేసి యజమానులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా కోటగిరి, పోతంగల్ మండలాల మెడికల్ షాపుల అసోసియేషన్ అధ్యక్షుడు బర్ల సాయిలు, ప్రధాన కార్యదర్శి సితాలే విజయ్ సంయుక్తంగా మాట్లాడారు. ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు జరపడం, మితిమీరిన డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల మార్కెట్లోకి నాసిరకమైన, నకిలీ మందులు చలామణి అయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల ఆన్‌లైన్ విధానం వల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చిన్న చిన్న మెడికల్ షాపుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని, వ్యాపారులు ఆర్థికంగా కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఎలాంటి స్పందన లేకపోవడంతోనే దేశవ్యాప్త బంద్‌కు పిలుపునివ్వాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, చిన్న వ్యాపారుల పొట్టకొట్టే జీవో 817ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు నాగభూషణం గౌడ్, దేవుడి సాయిలు, సాయాగౌడ్, నరేందర్, లింగారాం, గోపాల్, శ్రీకాంత్ తదితర మెడికల్ షాపుల నిర్వాహకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కటాక్షాపూర్ త్రికూట దేవాలయాల్లో ఘనంగా "హెరిటేజ్ వాక్"

- కాకతీయుల చారిత్రక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది :
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**హన్మకొండ/ ఆత్మకూరు మే20( సమయం న్యూస్ :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం పరిధిలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన కటాక్షాపూర్ త్రికూట దేవాలయాల వద్ద తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక -- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం "హెరిటేజ్ వాక్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ఛాహేత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పర్యాటక శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని హన్మకొండ జిల్లా కలెక్టర్ ఛాహేత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిలతో కలసి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పర్యాటక జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కటాక్షాపూర్ త్రికూట దేవాలయ పరిసరాల్లో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దేవాలయ చారిత్రక విశిష్టతను పరిశీలించారు.ఈ సందర్భంగా త్రికూట దేవాలయంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చారిత్రక కట్టడాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఎంతో బాధ్యతతో ఆలయాన్ని సంరక్షిస్తున్న తీరును ప్రశంసించారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద ఆర్చ్ నిర్మాణం చేపట్టేందుకు జిల్లా అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ కాకతీయుల నిర్మాణ శైలి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న చారిత్రక సంపదను వెలికితీసి ప్రజలకు పరిచయం చేయడం అవసరమని అన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయం చారిత్రకంగా ఎంతో విలువైనదని, దీనిని పరిరక్షించేందుకు సంబంధిత శాఖలతో కలిసి చర్యలు చేపడతామని తెలిపారు.కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక వారసత్వ కట్టడాలను కేవలం సంరక్షించడం మాత్రమే కాకుండా, వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా యువతలో చరిత్రపై అవగాహన పెంపొందుతుందని అన్నారు. కటాక్షాపూర్ ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కటాక్షాపూర్ త్రికూట దేవాలయంలో పర్యాటకులకు అవసరమైన సౌకర్యాల కల్పనతో పాటు సమీప చెరువులో బోటింగ్ వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతోనే "హెరిటేజ్ వాక్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కటాక్షాపూర్ వంటి చారిత్రక ప్రాంతాలను రాష్ట్ర పర్యాటక పటంలో ప్రముఖ స్థానంలో నిలపడంతో పాటు, పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్ పర్యాటక ప్రేమికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, "కమ్యూనిటీ కాంటాక్ట్" కార్యక్రమం"



**యాలాల్ మండలం, మే,20(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య ఆధ్వర్యంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ముమ్మరంగా "కమ్యూనిటీ కాంటాక్ట్ " కార్యక్రమం నిర్వహించారు.కాలనీలో విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు, అక్కడ నివసిస్తున్న ప్రజలందరి ఆధార్ కార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే కాలనీలో గంజాయి విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలు, బెల్ట్ షాపుల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను, 6 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరియు ఇట్టి కాలనీ లో ఉంటున్నా ఇద్దరు రౌడీ షీటర్స్ లను ఇద్దరు సస్పెక్ట్స్ లను తనిఖీ చెయ్యడం జరిగింది . అనుమానస్పదంగా కనిపించిన వారిని మొబైల్ చెక్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ తీసుకోని తనిఖీ చెయ్యడం జరిగింది.తనిఖీల అనంతరం డీఎస్పీ ఎన్. యాదయ్య కాలనీ వాసులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ప్రజల రక్షణ, భద్రత కోసమే ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. "పోలీసులు మరియు ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించడం ద్వారానే సమాజంలో నేరాలను పూర్తిగా అరికట్టగలుగుతాం. ప్రతి కాలనీ వాసి తమ పరిసరాల్లో జరుగుతున్న అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలి. ఈ సందర్భంగా కాలనీ వాసులకు సైబర్ నేరాల పట్ల, మహిళలపై జరుగుతున్న దాడుల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా, గంజాయి అమ్మకాలు లేదా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ తనిఖీల్లో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేష్, కరణ్‌కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ధరూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములుతో పాటు ఎనిమిది మంది ఎస్సైలు, 54 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళు ,, ఏఎస్సై లు పాల్గొన్నారు.

# పక్కా ఓటర్ల జాబితా తయారే లక్ష్యం

- రాజకీయ పార్టీల సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట మే20( సమయం న్యూస్).:** ఎలాంటి తప్పులు లేని, అత్యంత పారదర్శకమైన పక్కా ఓటర్ల జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం మరియు రాజకీయ పార్టీల ముఖ్య లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా యంత్రాంగం అత్యంత పారదర్శకంగా, ఖచ్చితమైన విచారణతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.రాజకీయ నాయకులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం ప్రతి రాజకీయ పార్టీ తక్షణమే తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని, అధికారులతో రాజకీయ నాయకులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 15నుండి ప్రారంభం అవుతుందని, జూన్ 15 నుండి 24 వరకు బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయి శిక్షణ, ప్రిపరేషన్, ప్రింటింగ్ జూన్ 25 నుండి జూలై 24వ తేదీ వరకు బిఎల్ఓలచే ఇంటింటికీ వెళ్లి సమగ్ర విచారణ, జులై, 24 న పోలింగ్ కేంద్రాలను ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించటం, జూలై 31న ఓటర్ల ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితా ప్రచురణ, జూలై 31 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ, జులై, 31 నుండి సెప్టెంబర్, 28 వరకు అభ్యంతరములు మరియు అభ్యంతరముల పరిష్కారం, అక్టోబర్, 1న ఓటర్ల తుది జాబితా అధికారిక ప్రచురణ చేయడం జరుగుతుందని వివరించారు.

**బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకం...**కొత్త ఓటర్ల నమోదు, జాబితా ప్రక్షాళనలో బూత్ స్థాయి అధికారుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి క్షుణ్ణంగా విచారణ చేసిన అనంతరం మాత్రమే కొత్త ఓటరు నమోదు ప్రక్రియ చేపడతారని, స్థానికంగా చనిపోయిన వారి పేర్లను తొలగించడం, వలస వెళ్లిన వారిని గుర్తించడంతో పాటు అర్హులైన కొత్త ఓటరు ఎవరూ కూడా జాబితాలో చేర్చే బాధ్యత బీఎల్ఓలపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల నియమ నిబంధనలపై కలెక్టర్ స్పష్టతనిచ్చారు. ప్రతి కొత్త పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండాలని, ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించకుండా ఉండేలా వీలైనంత సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 1-10-2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఫామ్-6 ద్వారా కొత్త ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఓటర్ల జాబితాలో తప్పుల సవరణలు, మార్పులు, చేర్పుల కోసం ఫామ్-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఒక దృఢమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు ప్రక్రియలో సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, రాజకీయ పార్టీల నుండి చెక్కిలం రాజేశ్వర రావు(×బీజ) ఎం డి అజిద్ (దీఫ్రీ)వి రవి (జూవీ) కె కరుణాకర్ (దీ=ా) ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పరిగి ప్రీమియర్ లీగ్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- PPL విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్. టీ. రామ్మోహన్ రెడ్డి.

**పరిగి మున్సిపల్ మే,20(సమయం న్యూస్) :** పరిగి పట్టణంలోని మినీ స్టేడియంలో గత కొన్ని రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగిన పరిగి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ (ట్రాా) ముగింపు కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ విజేతగా నిలిచిన "పరిగి ఇండియన్స్" జట్టుకు రూ. 1 లక్ష నగదు బహుమతి మరియు ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నరప్‌గా నిలిచిన "పరిగి నైట్ రైడర్స్" జట్టుకు రూ. 50 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీని ఎమ్మెల్యే ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు ఎమ్మెల్యే ు== ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తోందని కొనియాడారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ విజయవంతంగా టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, పరిగి మినీ స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. గతంలో స్టేడియం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం జరిగిందని,అదేవిధంగా బ్యాడ్మింటన్ కోర్ట్ ఏర్పాటు,వాకింగ్ ట్రాక్ అభివృద్ధి, ఓపెన్ జిమ్ ఏర్పాటు, ఆధునిక ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. యువత క్రీడల్లో మరింత రాణించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.




# ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**చిన్నారావు పేట మే20( సమయం న్యూస్). :** స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహనా కల్పించాలని,రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని,అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

# క్రమశిక్షణతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS
- నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- విలేజ్ పోలీస్ ఆఫీసర్లు గ్రామాల్లో విధిగా పర్యటించాలి.
- వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి.
- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలి.







**కోస్గి మున్సిపల్,(మం) మే,20(సమయం న్యూస్) :**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS నారాయణపేట జిల్లాలోని కోస్గి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం సందర్శించి విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్, సీఐ సైదులు, ఎస్సై బాలరాజు పూలమొక్కలు అందించి ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల పరేడ్ ను, యూనిఫాం టర్నౌట్ ను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రతి రోజు స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పిర్యాదుదరులు పోలీసు స్టేషన్ కి వస్తె ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు. ఆన్లైన్ లో ఏవిదంగా నమోదు చేస్తారు అని ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు ఆన్లైన్లో (జజుచీూ) లో ఏవిదంగా నమోదు చేస్తారు అని చేయు విధానము పరిశీలించి పాలు సూచనలు చేశారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యత, పరిశుభ్రత, ప్రజాసేవల అమలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను ఎస్పీ సమీక్షించారు. నేర నియంత్రణ, క్రైమ్ ప్రివెన్షన్ చర్యలు, కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలతో సత్సంబంధాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసులు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది నీట్ టర్న్ అవుట్‌తో పాటు వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను సావధానంగా, క్షుణ్ణంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో పోలీసులపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందించేలా వ్యవహరించాలని తెలిపారు. డయల్-100 సేవలపై వేగవంతంగా స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజల భద్రత, మహిళల రక్షణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే హాట్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనాల నివారణకు ముందస్తు నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, Prevention is Better Than Cure విధానంలో నేరాలు జరగక ముందే అప్రమత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలు, గ్రామాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, దొంగతనాలు జరిగిన వెంటనే డిటెక్షన్ చేయాలని ఆదేశించారు. అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు అక్రమ గోవుల రవాణాను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. కోస్గి పోలీసు స్టేషన్ లో గుడ్ వర్క్ చేసిన హెడ్ కానిస్టేబుల్స్ మురళి మోహన్, విజయమ్మ, పిసి లు యూనస్, టీ. అఖిల్,తనూజ్ లను ఎస్పీ అభినందించి రివార్డ్ ఇవ్వాలని తెలిపారు. డీఎస్పీ మహేష్, సీఐ సైదులు,ఎస్సై బాలరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన కొడంగల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము



**కొడంగల్ మున్సిపల్, మే,20(సమయం న్యూస్) :** కొడంగల్ మునిసిపాలిటీ లోని గాంధీనగర్ లో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి,తొందరగా పాఠశాల నిర్మాణ పనులను పూర్తి చెయలాని కాంట్రాక్టర్ శేఖర్ ను కొడంగల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము ఆదేశించారు,కాంగ్రెస్ నాయకులు దస్తప్ప ,లక్ష్మణ్ ఆయన వెంబడి ఉన్నారు.

# ప్రమాదవశాత్తు వాగులో మునిగి యువకుడు మృతి

...మద్దూరు ఎస్సై బిజ్జా శ్రీనివాసులు



**మద్దూరు మండలం, మే,20(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా, మద్దూరు ఎస్సై బిజ్జా శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం. ..మద్దూరు మండలం లోని మన్నపూర్ గ్రామములో జిన్నారం శివకుమార్ 19 (సం) యువకుడు ప్రమాదవశాత్తు మన్నపూర్ గ్రామ వాగులు మునిగి చనిపోయినట్లు తెలిపారు. మృతుని తల్లి ఎల్లమ్మ /భర్త ఆంజనేయులు మన్నపూర్ గ్రామ వారు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు ఎస్సై బిజ్జా శ్రీనివాసులు తెలిపారు.

# విఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

- కొడంగల్ మండల విఓఎల అధ్యక్షురాలు గౌరమ్మ



**కొడంగల్ ,మే20(సమయం న్యూస్ ):**విఓ ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కొడంగల్ మండల విఓఏల అధ్యక్షురాలు గౌరమ్మ పేర్కొన్నారు. కొడంగల్ మండల మహిళా సమాఖ్య కార్యలయం ముందు రాష్ట్ర విఓఏ జేఏసీ పిలుపుమేరకు టెంట్ వేసుకొనిసమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... విఓఏల దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, కనీస వేతనం రూ. 20000 కు పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సెర్ప్ ఉద్యోగులకు గుర్తించి హెచ్ఆర్ఏ వర్తించేలా చూడాలన్నారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించి భారత బీమా కల్పించాలన్నారు. 58 జీవోను సవరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విఓఏ ల ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కార్యదర్శి రమేష్, కోశాధికారి అంజయ్య, వి ఓ ఏ లు పెంటప్ప, బసంత్, మొగులప్ప, నజీర్,గణేష్ ,దత్తు, రవి,సువర్ణ,వరాలమ్మ,యం. మంజుల,సరోజ,సుజాత,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గోసేవలో తిర్మలాపూర్ అగ్రగామి బోధన్ గోశాలకు 200 గడ్డి మోపుల విరాళం

**పోతాంగల్, మే 20 ( సమయం న్యూస్ )** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్ర పరిధిలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ నివాసి రాజు పటేల్ తన మనవడు ఆయన్ష్ పటేల్ పేరిట ఒక గొప్ప సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బోధన్‌లోని గోశాలకు ఆయన 200 గడ్డి మోపుల పశుగ్రాసాన్ని విరాళంగా అందజేశారు. స్థానిక ప్రతినిధి పబ్బ శేఖర్ అందించిన సమాచారం, పిలుపు మేరకు ఈ పశుగ్రాసాన్ని సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పబ్బ శేఖర్ మాట్లాడుతూ.. తిర్మలాపూర్ గ్రామం నుండి గోసేవలో భాగంగా ఇప్పటివరకు దాదాపు 400 గడ్డి మోపులను బోధన్ గోశాలకు విజయవంతంగా పంపించామని వెల్లడించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ వితరణ కార్యక్రమంలో రాజు పటేల్ కుమార్తె పూజ పటేల్, అల్లుడు అజయ్ పటేల్ లతో పాటు గ్రామస్తులు విజయ్, సాయికృష్ణ, కాశి తదితరులు పాల్గొని పశుగ్రాసం వాహనాన్ని పంపించారు. గ్రామం నుండి గోశాలకు ఇంత పెద్ద ఎత్తున పశుగ్రాసం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలి.

**-జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఐఏఎస్.**




**నారాయణపేట, మే,20(సమయం న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నారాయణపేట నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రగతి పై ఆమె జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిపివో సుధాకర్ రెడ్డి తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ పథకం కింద 5 లక్షల నిధులను మంజూరు చేస్తోందని, లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల వారీగా మంజూరైన ఇండ్లను లబ్ధిదారులు తొందరగా నిర్మించుకునేలా వారిని అధికారులు ప్రోత్సహించాలన్నారు. నియోజక వర్గంలోని ఆయా మండలాలకు మంజూరైన ఇండ్లు, గృహ ప్రవేశాలకు సిద్ధమైన ఇండ్లు, వివిధ దశలలో ఉన్న ఇండ్ల గురించిన వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ లక్ష్యంలో ధన్వాడ మండలం 55 శాతం ఉండగా, నారాయణ పేట పట్టణంలో 34 శాతమే ఉండగా, పట్టణంలో తక్కువ శాతం లక్ష్యం ఉండటానికి గల కారణాలపై కలెక్టర్ వివరణ కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుండగా, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆమె అసహనం వ్యక్తం చేశారు. జూన్ 2 వరకు వీలైనన్నీ ఇండ్లను త్వరగా నిర్మింప చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, ఎంపీవోలు, హౌసింగ్ ఏ ఈ లు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కొడంగల్ నియోజకవర్గంలో....**జిల్లాలోని మద్దూరు, గుండుమాల్, కొత్తపల్లి, కోస్గి మండలాల కు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసి జూన్ 2 వరకు పెద్ద సంఖ్యలో గృహ ప్రవేశాలకు ఇండ్లను సిద్ధం చేయాలని సూచించారు. కొడంగల్ నియోజక వర్గంలోని మద్దూరు మండలం/ పట్టణం చివరి స్థానంలో ఉందని, కొత్తపల్లి మండలంలో టార్గెట్ పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.ఇండ్ల వారీగా తనకు రిపోర్ట్ ఇవ్వాలని ఎంపీడీవో ను ఆదేశించారు. అలాగే కోస్గి మున్సిపాలిటీ లోని 3, 4, 11, 16 వార్డులలో ఇండ్లు 40 శాతమే పూర్తి చేశారని, వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలని ఆమె మున్సిపల్ కమిషనర్ నాగరాజు ను ఆదేశించారు. గుండుమల్ మండలంలో మాత్రం ఇండ్ల నిర్మాణాల శాతం 78 కి చేరింది. తొందరలో 100 శాతానికి తీసుకు రావాలని ఆమె సూచించారు.గ్రామాలలో శానిటేషన్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ అధికారులు దృష్టి సారించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను కూడా వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక.
- ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి.
- మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి.
- దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి.




**నారాయణపేట, మే,20(సమయం న్యూస్) :** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్. చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారు .మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, హాజు=హ్రా జజూరా డ్రా= డ =ణ కమీషనర్, ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం మరియు హాజు=హ్రా కార్యక్రమా ల అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నారాయణపేట కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధికారులతో

జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కూలీలు లను సమీకరించి ఎక్కువ మంది హాజరు అయి పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూ రయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూ- ర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరా లను నివేదికలో పొందుపరచాలని సూచిం చారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు ఉపాధి హామీ కూలీలు ఎక్కువ మె- ంత్తంలో హాజరు అయి, 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని, నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధి కారులను సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సం బంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..